

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 32.0
కనిష్ఠం : 19.0

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6:22 (బుధ)
సహరి : 4:45 (గురు)



బూత్‌ల వారీగా సెక్టార్ ఆఫీసర్లు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్‌ల వారీగా సెక్టార్ అధికారులను నియమించారు. మండల స్థాయి అధికారులైన వీరు ఒక్కొక్కరికి పదికి పైగా పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. నియోజకవర్గాలు, పోలింగ్ బూత్‌ల వారీగా వివరాలివి..

తాడేపల్లిగూడెం సెక్టార్ అధికారులు

అధికారి పేరు.. హోదా	ఫోన్ నెంబరు	పోలింగ్ స్టేషన్ల నంబర్లు
1.పి.మురళీకృష్ణ(అగ్రికల్చర్ ఏడీ, టీపీజీ)	83310 56643	- 1,2,3,4,5,6,7,8,17,18,19,20,21,22
2.పి.గోపీచంద్(ఏఈఈ, ఆర్ఎంసీ, టీపీజీ)	94911 42837	- 29,30,27,28,23,24,25,26,31,32,33,34
3.కేవీవీఎస్ ప్రసాద్(డీఈ హౌసింగ్, టీపీజీ)	90009 92589	- 140,141,136,137,138,139,142,143,144
4.పీఎంకే జ్యోతి(ఎంఈవో, టీపీజీ)	99493 67526	- 37,38,36,16,9,10,11,12,13,14,15,39,134,135
5.బి.రవిబాబు(ఏఈ ఆర్అండ్‌బీ, టీపీజీ)	94408 18729	- 41,42,56,40,51,52,53,58,54,55,57,43
6.బి.కుబియా(డీఈ మున్సిపాలిటీ, టీపీజీ)	98499 07165	- 84,85,86,80,81,82,83,128,130,129,131
7.డి.మురళీకృష్ణ (మున్సిపల్ ఇంజనీర్, టీపీజీ)	98499 06547	- 92,93,87,88,89,90,91,97,98,99,100,101,102
8.ఆర్ఎస్ ప్రసాద్(వ్యవసాయశాఖాధికారి, టీపీజీ)	83310 56684	- 94,95,96,105,106,107,110,108,109,111,112,103,104,127
9.పి.శ్రీలక్ష్మి(ఉద్యాన అధికారి, టీపీజీ)	94417 61738	- 77,78,79,113,114,122,125,126,115,116,117
10.డీ.ఎం.కోటేశ్వరరావు(డీఈ ఆర్అండ్‌బీ టీపీజీ)	94408 18309	- 123,124,147,148,149,150,145,146,35
11.యూ.నవీన్(ఏఈ పీఆర్, పెంటపాడు)	88618 97131	- 118,119,120,121,132,133,151,152,153,154
12.కె.రాజేంద్రప్రసాద్(ఏవో సీడ్‌టెస్టింగ్, టీపీజీ)	89192 67598	- 72,75,76,73,74,67,68,48,49,50,44,45,46,47
13.వీఎస్ కిరణ్‌కుమార్(ఏఈ ఇరిగేషన్, పెంటపాడు)	83090 44926	- 69,70,71,66,65,64,59,60,61,62,63
14.కె.పార్థసారథి(ఏవో, పెంటపాడు)	83310 56687	- 171,172,177,178,176,179,180,181,173,174,175
15.వి.శేషగిరి(ఏడీఏ ఆఫీస్, పీటీఎల్, టీపీజీ)	94906 48806	- 185,182,183,184,187,188,189,190,191,192
16.ఎం.పార్థసారధి(ఏడీ, సీడ్ టెస్టింగ్, టీపీజీ)	83310 56657	- 158,170,200,201,202,198,199,195,196,197,186,193,194
17.కే.పార్వతి (ఏవో, సీడ్‌టెస్టింగ్, టీపీజీ)	83310 56750	- 163,164,165,166,161,162,159,160,155,156,157
18.టీవీ రామకృష్ణ (ఎంఈవో, పెంటపాడు)	96404 61141	- 167,168,169,203,204,205,206,207,208,209

ఆచంట సెక్టార్ అధికారులు

1.ఏఆర్‌వీపీ యశ్వంత్(ఆర్అండ్‌బీ ఏఈఈ)	94408 18728	- 1,2,3,4,5,6,29,30,31,32,33,34,35,36
2.పి.సూర్యనారాయణరాజు (ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ)	94917 18115	- 37,38,39,40,41,42,43,44,45,46
3.యు.నాగేశ్వరరావు (ఎంఈవో-పెనుమంట్ర)	92475 63836	- 117,118,119,120,121,122,123,124,125,126,127
4.సత్తి నాగిరెడ్డి (పీఆర్ ఏఈ-పెనుమంట్ర)	98495 24038	- 106,107,108,109,110,111,112,113,114,115,116,47,140,141
5.జి.వి.సూర్యనారాయణ (పోడూరు ఎంఈవో)	99492 55620	- 128,129,130,131,132,133,134,135,136,137,147
6.ఎం.శ్రీనివాస్ (పెనుగొండ ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ)	90003 11131	- 52,53,54,55,56,57,58
7.డి.సుభాకరరావు(పెనుగొండ ఎంఈవో)	99593 23559	- 48,49,50,51,61,62,63,64,65
8.ఎస్.ఏడుకొండలు(పెనుగొండ పీఆర్ ఏఈ)	94402 16287	- 7,8,9,10,24,25,26,27,28
9.జి.సత్యనారాయణ(పోడూరు ఏవో)	83310 56730	- 148,149,150,151,152,153,154, 155,166
10.యస్.వెంకటరాజు(పోడూరు హౌసింగ్ ఏఈ)	70939 30662	- 94,105,138,139,142,143,144,145,146
11.టి.ఆర్.వి.ప్రసాద్(పెనుగొండ ఆర్అండ్‌బీ ఏఈ)	94906 12769	- 59,60,66,67,68,69,70,71,72,73
12.పి.స్పందన(పెనుగొండ ఏవో)	83310 56695	- 11,12,13,14,15,16,17,18,19,20,21
13.జి.జయశంకర్(మార్టేరు ఇరిగేషన్ ఏఈ)	94920 77231	- 22,23,74,75,76,77,78,79,80,81,82
14.ఎ.కె.మల్లేశ్వరరావు(పెనుమంట్ర హౌసింగ్ ఏఈ)	70939 30645	- 83,84,86,87,88,89,90,170,171
15.పి.రాజేంద్రప్రసాద్(ఆచంట ఎంఈవో)	98665 78116	- 93, 96,97,98,99,100,101,102,103,104
16.టి.మూర్తిబాబు(ఆచంట ఈవోపీఆర్డీ)	98668 16908	- 156,157,158,159,160,161,162,163,164,165,
17.ఎ.కృష్ణకుమారి(పెనుమంట్ర పీడీపీవో)	94910 51583	- 91,92,95,167,168,169,172,173,174,175
18.సి.హెచ్.ఎస్.వెంకటరెడ్డి(పెనుగొండ ఈవోపీఆర్డీ)	98498 69795	- 176,177,178,179,180,181,182,183,184
19.కె.శ్రీనివాస్(పెనుగొండ ఇరిగేషన్ ఏఈ)	99895 66839	- 85,185,186,187

నరసాపురం సెక్టార్ అధికారులు

1.తాడి లోకేష్ (నరసాపురం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ)	88863 79777	- 6,5,59,60,4,3,2,62,63,64,65,61,1
2.వై.వి.నాగేశ్వరరావు (నరసాపురం పీఆర్ ఏఈ)	94902 95293	- 7,8,9,10,11,12,13,53,54,
3.బి.మోహన్‌కృష్ణ (నరసాపురం ఇరిగేషన్ ఏఈ)	98665 87045	- 14,15,16,17,18,19,20,21,22,23,24
4.వి.మణి (నరసాపురం మున్సిపల్ ఏఈ)	70938 22566	- 25, 26,27,28,45,46,31,47,48,52
5.వై.సునీల్ (నరసాపురం ఎంఏయుడి ఏఈ)	76750 51524	- 44,42,3,33,29,30,34,35,32
6పుష్పరాజ్యం (నరసాపురం ఎంఈవో)	94400 50638	- 36,37,49,50,51,38,39,40,41
7.ఈ.అనిల్‌కుమారి (నరసాపురం వ్యవసాయ ఏడీ)	83310 56653	- 58,56,57,55,111,112,113,108,109,110,114,115
8.పి.వెంకటేశ్వరావు (హౌసింగ్ డీఈఈ)	70939 30612	- 96,97,99,100,104,98,105,106,107,66,67,68
9.సిహెచ్ రాంబాబు (మొగల్తూరు ఫిషరీస్ డీఈ)	98664 18909	- 101,102,103,89,88,87,86,85,83,80,81,82,
10.శ్యామ్యూల్‌జాన్ (మొగల్తూరు ఎంఈవో-2)	89853 79231	- 78,79,73,74,75,76,77,71,72,69,70
11.కిరణ్‌కుమార్ (నరసాపురం ఆర్అండ్‌బీ డీఈఈ)	94408 18306	- 141,142,143,14,138,139,137,136,134,135,140
12.యు.ఊర్మిళ (మొగల్తూరు సీడీపీవో)	94910 51578	- 92,93,94,95,90,91,131,132,133,145,146
13.ఏడీ ఏడుకొండలు (నరసాపురం ఫిషరీస్ ఏడీ)	62814 84779	- 153,154,151,152,155,156,157,150,149,148,147
14. సీహెచ్‌వీవీ సత్యనారాయణ (ఇరిగేషన్ డీఈఈ)	96033 92009	- 158,159,160,161,162,163,164,165,166,167,168,169
15. కె.రాజశేఖర్ (నరసాపురం ఏవో)	83310 56725	- 120,117,118,119,121,122
16. వివి వీరభద్రరావు (నరసాపురం ఏవో)	96662 90336	- 116,123,124,125,127,126,128,130,129

తణుకు సెక్టార్ అధికారులు

1.జీబీవీ ప్రసాదరావు(ఎంఇఓ-2 ఇరగవరం)	96665 05323	- 155,156,157,158,159,160,161,162,163,164,165,166,167
2.సీహెచ్ రామకృష్ణ, (ఇరగవరం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ)	91001 21245	- 68,169,191,192,193,194,195,196,207,208,209,210
3.జి.శ్రీనివాసరావు (ఇరగవరం పీఆర్ ఏఈ)	94412 65312	- 197,198,199,200,201,202,203,204,205,206,231,232,233
4.వై.రాఘవేంద్రరావు (ఇరగవరం ఏఏవో)	83310 56694	- 219,211,212,213,214,215,216,217,218
5.పి.సూర్యనారాయణ (తణుకు పీఆర్ ఏఈఈ)	99499 84810	- 220,221,222,223,224,225,226,227,228,229,230
6.ఏపీ సత్యనారాయణ (అత్తిలి డ్రెయిన్ల ఏఈ)	70366 01442	- 128,129,130,131,132,133,134,135
7.టీకేఎన్‌డీ రాజేష్ (అత్తిలి ఎంఏవో)	83310 56697	- 136,137,138,139,148,149,150,151,152
8.ఎంవీఎల్‌కే ప్రసాదు (అత్తిలి ఎంఈవో-2)	99635 94538	- 140,141,142,143,144,145,146,147
9.పి.వెంకటేశ్వరరావు,(కో ఆపరేటివ్ రిజిస్ట్రార్)	99590 90969	- 108,109,110,111,112,113,118, 119,120,126,127,153,154
10.కె.అనిల్ తేజ, (ఏఈఈ ఇరిగేషన్ అత్తిలి)	93986 38768	- 114,115,116,117,121,122,123,124,125
11.ఎం.శ్రీనివాసరావు (ఈవోఆర్డీ అత్తిలి)	80960 98111	- 1,2,3,4,5,6,7,103,104,105,106,107
12.డి.మురళీసత్యనారాయణ (ఏఈవో-1 తణుకు)	96525 32611	- 9,10,11,12,13,14,15,16,17,18
13.ఏఎస్ఆర్ కోటేశ్వరరావు(ఈవోఆర్డీ తణుకు)	98857 62169	- 19,20,21,22,23,24,25,26,27,28
14.ఎస్.చైతన్యబాబు(ఏఈ తణుకు)	94405 39597	- 8,93,94,95,96,97,98,185,188, 189,190
15.పి.వివేకానంద, (ఏఈఈ డ్రైనేజీ, తణుకు)	95509 44777	- 170,171,172,173,174,175,176,184,177,178,179,180,181,182,183
16.ఎంవీ రమేష్ (ఏడీఏ, తణుకు)	83310 56645	- 29,30,31,32,33,34,35,36,100,101, 102
17.సీహెచ్ శ్రీనివాసరావు (ఎంఏవో తణుకు)	95023 64661	- 70,71,72,73,74,75,76,77
18.ఎంఎన్ ఆలీస్టిన్, (ఏఈఈపీఆర్ తణుకు)	99890 24717	- 66,67,68,69,80,81,87,88,89,90
19.బి.విజయ్‌కుమార్ (డీఈఈపీఆర్ తణుకు)	90009 39706	- 78,79,82,83,186,187
20.సీహెచ్ మణికుమార్ (పీఆర్ డీఈఈ)	63040 36463	- 84,85,86,91,92,99
21.ఎన్‌బాలమురళీకృష్ణ (ఇరిగేషన్ ఏఈఈ)	98856 61663	- 37,38,39,40,41,42,43,44,47,48
22.కె.శ్రీనివాసు, (డీఈఈ ఇరిగేషన్ తణుకు)	94914 19532	- 45,46,49,50,51,56,57,58,65
23.ఎన్.సాంబశివరావు (ఆర్అండ్‌బీ డీఈ తణుకు)	94408 18308	- 52,53,54,55,59,60,61,62,63,64

పాలకొల్లు సెక్టార్ అధికారులు

1.ఎస్.శ్రీనివాస్ (ఏఈ ఇరిగేషన్, పాలకొల్లు)	93463 77495	- 148,145,146,144,150,151,152,153,154,155,156
2.ఎ.పార్వతి (ఏడీ అగ్రికల్చరల్, పాలకొల్లు)	83310 56652	- 147,149,140,141,139,138,142,143,1,2
3.కె.శ్రీనివాస్ (ఏఈ హౌసింగ్ రూరల్ పాలకొల్లు)	70939 30660	- 131,132,133,134,125,126,127,3,4,5
4.కె.శాంమ్యూల్ (ఏఈ పీఆర్ పాలకొల్లు)	94406 56679	- 135,136,137,128,129,130,124,15,8,9,6,7
5.వి.శాంబాబు (ఏఈ పీఆర్ యలమంచిలి)	94409 47326	- 163,161,162,164,165,166,160,159,157,158
6.డీవీ రమణ (డీవైఈఈ ఆర్అండ్‌బీ, పాలకొల్లు)	94408 18305	- 121,122,123,10,11,12,13,14,16,17,18
7.డి.సత్యనారాయణ (పీఆర్ డీఈఈ, పాలకొల్లు)	94903 53957	- 67,171,170,169,167,168
8.డీవీఎస్ఎస్ఎస్‌హెచ్ మూర్తి (ఏఈ ఆర్అండ్‌బీ)	94408 81720	- 70,25,24,19,20,23,21,22
9.జి.వీరాస్వామి (ఎంఈవో 1 పాలకొల్లు)	99890 07026	- 68,69,62,61,63,64,65,66,172,173,174
10.ఎం.సురేష్‌బాబు (ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్)	99493 96058	- 58,59,60,57,26,27,28
11. సీహెచ్ దేవి (అగ్రికల్చరల్ ఆఫీసర్)	83310 56726	- 175,176,177,178,179,180,181
12.పి.బుజ్జేశ్వరరావు (ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, పోడూరు)	63009 87399	- 182,183,184,185,188,187,186,189,190
13.ఎస్‌కే అమీర్ షరీఫ్ (ఈవోపీఆర్డీ యలమంచిలి)	81255 19786	- 54,55,49,48,52,51,53
14.కే.ఎం.వైభవతి (ఈవోపీఆర్డీ, పాలకొల్లు)	99635 86289	- 56,50,46,47,29,30,31,32
15.వీవీ రమణ (ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, పాలకొల్లు)	98669 53573	- 39,40,43,44,41,42,36,35,33,34
16.పి.సతీష్ (ఏఈ, పాలకొల్లు మున్సిపాలిటీ)	77309 48674	- 72,73,74,75,76,77,78,79,80,81
17.ఎం.సాంబశివరావు (ఏఈ పాలకొల్లు మున్సిపాలిటీ)	79893 65919	- 82,83,84,85,86,87,88,89,90
18.కె.రాజకుమార్, డీఈఈ పాలకొల్లు మున్సిపాలిటీ)	90324 69915	- 91,92,93,94,95,96,98,99,100,101,102
19.ఆర్ఎస్‌వీఎస్ శర్మ(ఎంఈవో 2 పాలకొల్లు)	86390 51776	- 71,103,104,105,106,107,108,109
20.ఎం.శామ్యూల్ జాన్సన్ (ఏవో, పాలకొల్లు)	83310 56728	- 110,111,112,113,114,115,116,117,118,119,120
21.ఎల్.రాజు (ఫిషరీస్ ఆఫీసర్ పాలకొల్లు)	93915 44534	- 45,37,38

తేల్చాల్సింది కమలమే !

ఏలూరు - నరసాపురం ఎంపీ స్థానాలు ఏ పార్టీకి

ఏలూరు, నరసాపురం లోక్‌సభ స్థానాల నుంచి ఎవరెవరు పోటీ చేయబోతున్నారు ? ఏ స్థానాన్ని ఏ పార్టీ ఎంచుకున్నాయి ? ఎన్నికల కురుక్షేత్రంలో ఎత్తులు, పైఎత్తులు ఎలా సాగుతున్నాయి ? ఉమ్మడిగా జతకట్టి 'త్రిశూలం' వైసీపీపై ఎలా దూసుకుపోతోంది ? ఇలా ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే కమలంలో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన వీడాలి. ఆ పార్టీ ఇచ్చే ముక్తాయింపును బట్టే అభ్యర్థుల ఎంపిక జరగబోతోంది.

కేటాయింపుపై రోజంతా కమలనాథుల సుదీర్ఘ కసరత్తు

- అది తేల్చిన తర్వాతే ఉమ్మడి జాబితా విడుదల
- నేడో, రేపో ప్రకటనపై ఆశలు

(ఏలూరు - ఆంధ్రజ్యోతి ప్రతినిధి):


పొత్తుల్లో భాగంగా ఏలూరు లోక్‌సభ స్థానం తెలుగుదేశానికి, నరసాపురం బీజేపీకి వెళ్లింది. ముందుగా బీజేపీ, ఏలూరు లేదా నరసాపురం లోక్‌సభ స్థానాలకు తన అభ్యర్థులను ప్రకటిస్తే తదనుగుణంగానే టీడీపీ తదుపరి నిర్ణయం తీసుకుంటుందంటూ విశ్లేషణ ఆరంభమైంది. ఏలూరు స్థానాన్ని బీజేపీకి కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపనాచౌదరి చొచ్చుకువచ్చారు. తదనుగుణంగానే ఆత్మీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ వర్గాలు తనకు చేదోడువాదోడుగా ఉన్నాయంటూ ఎప్పుడు జాబితా వెలువడినా ఆ జాబితాలో తన పేరు తప్పనిసరిగా ఉంటుందంటూ ఇప్పటి వరకు ధీమా వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఉమ్మడి పొత్తులో ఉన్న పార్టీల్లో ఒకింత గందరగోళం ఏర్పరచింది. తొలుత ఏలూరులో పోటీకి గోరుముచ్చు గోపాల్‌యాదవ్ టీడీపీ నుంచి ముందుకు వచ్చారు. మూడు రోజులుగా ఈ స్థానం నుంచి తన పోటీ ఖాయమైందని యనమల రామకృష్ణుడి అల్లుడు పుట్టా మహేష్‌యాదవ్ పేరిట ప్రచారం సాగింది. వీరిద్దరూ కాకుండా పోలీస్ అధికారి సత్యనారాయణ పేరు పరిశీలనకు వచ్చినట్టు ఆయనవైపే అదిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు మరో ప్రచారం మంగళవారం వరకు వ్యాపించింది. సత్యనారాయణది కైకలూరు నియోజకవర్గం పరిధిలోని మండవల్లి స్వగ్రామం. జంట నగరాల్లో ఐజీ స్థాయి హోదాలో ఆయన ఉన్నారు.

• ఎవరు.. ఏ పార్టీ నుంచి





తపన చౌదరి, రఘురామకృష్ణంరాజు





గోపాల్ యాదవ్, పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్





సత్యనారాయణ - శ్రీనివాసవర్మ

టీడీపీ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి ప్రదర్శించడం దీనికి అనువుగానే కొందరు నేతలు ఆయనను టీడీపీకి



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం

ముఖ్య నేతల ముందుకు తీసుకువెళ్ళగలిగారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన ఆయన బీసీ ఓటర్లతోపాటు మిగతా వారిని ఆకట్టుకుంటారని ఆయన అనుకూలురు ప్రచారానికి దిగారు.

రఘురామ ఏ పార్టీ నుంచి ?

నరసాపురంలో ఇంకో సీన్ నడుస్తోంది. ఈ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ రఘురామకృష్ణంరాజు పోటీ చేయడం ఖాయమనే ధీమాతోనే ఆయన ముఖ్య అనుచరగణమంతా ఉంది. ఈ లోక్‌సభ స్థానాన్ని పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించారు. తాజా పరిణామాల క్రమంలో రఘురామ ఏ పార్టీ నుంచి పోటీ చేయబోతున్నాడంటూ జనసేన, టీడీపీ, బీజేపీ వర్గాల్లో చర్చ సాగుతోంది. బీజేపీ పొత్తులో తనకు కేటాయించిన ఆరు లోక్‌సభ స్థానాలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తుకు దిగింది. బీజేపీ కోర్ కమిటీ ఒకమారు సమావేశమై మంగళవారం రాత్రి ఢిల్లీలోని ముఖ్య నేతలతో సంప్రదింపులు చేస్తోంది. ఏ పరిస్థితుల్లోనూ బీజేపీ తనకు కేటాయించిన ఆరు స్థానాల్లో ఎంపీ అభ్యర్థులను నిర్ధారించిన తరువాతే జాబితా విడుదలకు తెలుగుదేశం, జనసేన సిద్ధం అవుతున్నాయి. ఎందుకంటే ప్రత్యేకించి నరసాపురం స్థానం ఒకవైపు కీలకం కావడం, రెండోది ఏలూరు లోక్‌సభ స్థానం బీజేపీ ముఖ్యనేతలు ఆశించటం తాజా రాజకీయ పరిణామం. ఈ రెండింటిలో చివరికి ఏ స్థానాన్ని బీజేపీ మిగుల్చుకుంటుంది, లేదా తమకు పొత్తులో భాగంగా ముందస్తుగా కేటాయించిన నరసాపురంనే ఎంపిక చేసుకొని అక్కడే అభ్యర్థిని నిర్ధారించి ప్రకటించబోతుందా? అనేది ఇప్పుడు అందరి ముందు ఉన్న ఏకైక ప్రశ్న. మరోవైపు నరసాపురం ఎంపీ స్థానానికి శ్రీనివాసవర్మ దరఖాస్తు చేసుకున్నారు.

బీజేపీ తేలిస్తేనే..

ఎంపీ స్థానంలో ఎవరెవరు పోటీ చేయబోతున్నారనే జాబితాను ప్రకటించటానికి బీజేపీ చేసిన జాప్యమే కారణంగా భావిస్తున్నారు. ఎంపీ అభ్యర్థుల జాబితాను మంగళ, బుధవారాల్లోనే తేల్చాల్సి ఉంది. ఈ దిశగానే తెలుగుదేశం ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తి చేసిందని, ఆరు స్థానాల్లో బీజేపీ, రెండుస్థానాల్లో జనసేన అభ్యర్థులు ఇద్దర్ని ఖరారు చేసి ఉమ్మడిగా ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన ఉంటుందని అందరూ భావించారు. అయితే కమలనాథులు మాత్రం ఎంపీ స్థానాల అభ్యర్థుల విషయంలో సుదీర్ఘకసరత్తు కొనసాగిస్తున్నారు. ప్రత్యేకించి రఘురామకృష్ణంరాజు పోటీ ఒక మేజర్ సబ్జెక్టుగా మారింది. వీలైతే బుధవారం నాటికి జాబితా బహిర్గతం చేయాలనే దిశగా మంగళవారం అంతా బీజేపీ అభ్యర్థులపై తుదిచర్చలో నిర్ధారణకు రావచ్చని ఇంకొందరి భావన. ఇదంతా సాఫీగా సాగితే జాబితా రెడీ అయ్యి ప్రకటన వెలువడుతుంది.

ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

- జిల్లా కలెక్టరు సుమిత్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం, మార్చి 19: ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల నివేదికల సమర్పణ, సి.విజిల్, సువిధ యాప్, కంట్రోల్ రూమ్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టరు దిశా నిర్దేశం చేశారు. మోడల్ ప్రవర్తన నియమావళి, వ్యయ ఉల్లంఘలను, తదితర అంశాలు సి.విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుపై తక్షణం స్పందించాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్‌కు రోజువారీ సమర్పించవలసిన నివేదికలు సకాలంలో అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. షిఫ్ట్‌ల వారీగా 24 గంటలు అత్యంత బాధ్యతతో పనిచేయాలన్నారు. కంట్రోల్ రూమ్‌పై ఫిర్యాదు రాకుండా అధికారులు, టెక్నికల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇీఆర్వో జె.ఉదయభాస్కరరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ కానాల సంగీత్‌మాధుర్, సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసిరావు, డిప్యూటీ తహశీల్దార్లు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైసీపీ సర్కార్ రంగుల పిచ్చికి..

అధికారులకు తలబొప్పి

ఎన్నికల కోడ్‌లో ఏం చేస్తారో ?

టిడ్కో, సచివాలయ భవనాలకు పార్టీ రంగులు

కోట్ల రూపాయలు వృథా.. మళ్లీ మార్చాల్సిందే

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ సర్కార్ రంగుల పిచ్చికి కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కాబోతోంది. సచివాలయాలు, ఆర్బీకేలు, టిడ్కో ఇళ్లకు వైసీపీ రంగులు వేశారు. టీడీపీ హయాంలో సిద్ధమైన టిడ్కో ఇళ్లనూ వదల్లేదు. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో నిర్మించిన టిడ్కో ఇళ్లన్నింటికీ వేసిన ఈ రంగులకు దాదాపు రూ.10 కోట్లు వెచ్చించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం.. ఈ రంగులన్నీ మార్చాలి. లేదంటే నియమావళి ఉల్లంఘించినట్టు అవుతుంది. ఫ్లెక్సీల తొలగింపు కార్యక్రమాలను అధికారులు ప్రారంభించారు. నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసకుంటామంటూ అధికారులు హెచ్చరిస్తున్నారు. అదే టిడ్కో ఇళ్లు, సచివాలయాల రంగుల విషయంలో తర్జన భర్జన పడుతున్నారు. ప్రజాధనంతో పార్టీ రంగులు వేసుకోవడం వైసీపీ హయాంలోనే తెరపైకి తెచ్చారు. చివరకు జనన ధ్రువీకరణ పత్రాలు, రైతులకు ఇచ్చే పట్టాదార్ పాస్ పుస్తకాలపైన జగన్ ఫొటోలను ముద్రించి ఇచ్చారు. ఇలా ప్రచార పిచ్చితోనే వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు గడిపింది. తాజాగా సచివాలయాల్లో ఇచ్చే అన్ని ధ్రువీకరణ పత్రాల్లో జగన్ బొమ్మను తొలగించారు. గతంలో మాదిరిగానే పత్రాలు మంజూరు చేస్తున్నారు. కాని, టిడ్కో ఇళ్లు, ఇతర ప్రభుత్వ భవనాల విషయంలో అధికారులు ఏం చేస్తారంటూ అన్ని రాజకీయ పక్షాలు వేచి చూస్తున్నాయి. ఇవి మార్చాలంటే వ్యయప్రయాసలతో కూడుకున్నది. ఎన్నికల నిబంధనలు అంటూ హెచ్చరికలు చేస్తున్నా సరే భవనాలకు వైసీపీ రంగులపై అధికారులు ఎలా వ్యవహరిస్తానేది ప్రశ్నార్థకంగా మారింది.



మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్‌లో వైసీపీ రంగుల్లో వున్న గ్రామ స్వాగతం బోర్డుకు పేపర్లు అతికిస్తున్న సిబ్బంది

భీమవరంలో హెల్ప్ డెస్క్



ఆర్వో శ్రీనివాసులురాజు

భీమవరం, మార్చి 19 : 'భీమవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎటువంటి సంఘటనలు జరిగినా ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం. ఇందుకు మునిసిపాలిటీ ఆవరణలోని ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదుల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం' అని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాసులు రాజు ప్రకటించారు. మంగళవారం తన చాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'నియోజకవర్గ అభ్యర్థులు తమ నామినేషన్లను భీమవరం ఆర్డీవో కార్యాలయంలో దాఖలు చేయాలి. అభ్యర్థితోపాటు మరో నలుగురు వ్యక్తులను మాత్రమే లోనికి అనుమతిస్తాం. నియోజకవర్గంలో రాజకీయ పక్షాల నుంచి ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలిగినా, మైక్‌లతో ఇబ్బందులు, బహుమతులు తీసుకోమని, ఓట్ల కోసం వత్తిడి చేసినా మాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా సిటిజన్ విజిల్ అనే యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని దానిలో ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరిస్తాం. ప్రజలు, మీడియా ప్రతినిధులు తమ ఫిర్యాదులను 08816-299622కి ఫోన్ చేయవచ్చు. లోసరి వద్ద చెక్ పోస్టు పనిచేస్తోంది. ఏఎస్ఐ నాయకత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం భీమవరం, వీరవాసరం మండలాల్లో రోజూ పర్యటిస్తోంది. వారికి ఓటర్లు ఫిర్యాదు చేయవచ్చు. ఇక రవాణా చేస్తున్నప్పుడు ఎవరి వద్దనైనా రూ.50 వేలకు మించి నగదు ఉంటే తగిన ఆధారాలు చూపించాలి. అలాగే పది లక్షల నగదు దాటితే ముగ్గురితో కూడిన బృందం తనిఖీ చేస్తుంది. వారికి ఆధారాలు చూపించాలి. లేకుంటే నగదును సీజ్ చేస్తాం. పెద్ద మొత్తంలో దొరికిన నగదును ఉండి ఐటీఐ లాకర్‌లలో భద్రపరచి ఎన్నికల తర్వాత రిలీజ్ చేస్తాం' అని ఆర్డీవో తెలిపారు.

పది పరీక్ష ప్రశాంతం

భీమవరం రూరల్, మార్చి 19 : పదో తరగతి పబ్లిక్ పరీక్ష హిందీ మంగళవారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని 127 పరీక్ష కేంద్రాలలో పరీక్షకు 21,462 మంది విద్యార్థులకు 20,455 మంది హాజరవగా 1,007 మంది గైర్హాజరయ్యారు. ఎస్ఎస్‌సీ (ఏపీఓఎస్ఎస్) పరీక్షకు 83 మందికి 75 మంది హాజరయ్యారు. ఇంటర్మీడియట్(ఏపీవోఎస్ఎస్) పబ్లిక్ పరీక్ష సంబంధించి బయోలజీ సైన్స్, కామర్స్ పరీక్షకు 690 మందికి 629 మంది హాజరైనట్లు డీఈవో వెంకటరమణ తెలిపారు.

పది పరీక్షకు వెళుతుండగా ప్రమాదం

విద్యార్థి తలకు గాయం..చికిత్స తీసుకుని హాజరు


గాయమైన విద్యార్థి యువరాజు

వీరవాసరం, జనవరి 19: వీరవాసరంలోని పదో తరగతి పరీక్ష రాసేందుకు వెళుతున్న విద్యార్థి ప్రమాదానికి గురై గాయాల పాలయ్యాడు. ప్రథమ చికిత్స అనంతరం తిరిగి వచ్చి పరీక్ష రాశాడు. వీరవాసరం ఎంఆర్‌కె జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న అడిదల యువరాజును డివైన్‌మెర్సీ స్కూల్‌లో పరీక్ష రాసేందుకు మంగళవారం బాలేపల్లి నుంచి గుడాల రవి అనే వ్యక్తి మోటారుబైక్‌పై తీసుకు వస్తున్నాడు.వీరవాసరం-పాలకొల్లు రహదారి పక్కన ఉన్న పరీక్ష కేంద్రంలోకి వెడుతుండగా పాలకొల్లు నుంచి వస్తున్న మోటార్‌బైక్ ఢీకొట్టింది. రెండు బైక్‌లపై ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. 108 వాహనంలో వీరిని భీమవరం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. యువరాజు పదో తరగతి పరీక్ష రాయాల్సి ఉండడంతో జిల్లా విద్యాశాఖాధికారులకు సమాచారం అందించారు. తలకు గాయమైనప్పటికీ యువరాజు హిందీ పరీక్ష రాసేందుకు సముఖత వ్యక్తం చేయడంతో ప్రాథమిక చికిత్స అనంతరం అరగంట లేటయినా పరీక్షా కేంద్రానికి అనుమతి ఇచ్చారు.

పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్లు స్వాధీనం

ఆకివీడు, మార్చి 19: పదో తరగతి హిందీ పరీక్ష జరుగుతున్న ఆకివీడులోని ఒక ప్రైవేటు స్కూల్‌లో బీరువాలో ఫోన్‌లు ఉండడంతో స్వాధీనం చేసుకున్నారు. పరీక్షల సందర్భంగా నో సెల్‌ఫోన్ జోన్‌గా ప్రకటించడంతో స్కూళ్లకు ఫోన్‌లను అనుమతించడం లేదు. మంగళవారం అబ్జర్వర్ ఆర్.నరశింహారావు పరీక్ష కేంద్రం తనిఖీకి వచ్చిన సమయంలో సీఎస్, డీవోలతో పాటు ఇన్విజిలేటర్ల ఫోన్లు బీరువాలో ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకొని భీమవరం డీఈవో కార్యాలయంలో అప్పగించారు. పరీక్ష సమయంలో సెక్యూరిటీ దగ్గర ఉంచాలని నిబంధనలు ఉన్నాయని నిబంధనలకు విరుద్ధంగా ఫోన్లు తీసుకురావడంపై విచారణ నిర్వహించి అనంతరం సంబంధిత అధికారులపై చర్యలు చేపడతామని హెచ్చరించారు.


బూన్‌కి జాతీయ పురస్కారం అందజేస్తున్న ఎన్‌సీఆర్‌సీ చైర్మన్ నాగేశ్వరరావు

జేమ్స్ బూన్‌కి మానవ హక్కుల సేవా పురస్కారం

ఏలూరు ఎడ్యుకేషన్, మార్చి 19 : వైద్య, ఆరోగ్యరంగాల్లో మానవ హక్కులపై వివిధ కార్యక్రమాలు చేపట్టినందుకు జిల్లాకు చెందిన జాతీయ వినియోగదారుల హక్కుల సమాఖ్య (ఎన్ఎఫ్‌హెచ్‌ఆర్‌సీ) జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ డాక్టర్ పి.జేమ్స్ బూన్‌కు ఎన్‌సీఆర్‌సీ జాతీయ పురస్కారం లభించింది. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని ఇటీవల ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ (ఐఐసీ)లో నిర్వహించిన సదస్సులో ఈ అవార్డుని జేమ్స్ బూన్‌కు నేషనల్ కన్స్యూమర్స్ రైట్స్ కమిషన్ చైర్మన్ నాగేశ్వరరావు అందజేశారు. ఐదేళ్ళుగా వైద్య ఆరోగ్య రంగంలో వినియోగదారుల హక్కులకోసం ఆయనచేస్తున్న కృషిని అభినందించారు. ఈయనతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన 30 మందికి పురస్కారాలను బహూకరించారు.

ప్రజలకు అసౌకర్యం లేకుండా వైద్యం అందించాలి


శృంగవృక్షంలో మెడికల్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో మహేశ్వరరావు

పాలకోడేరు, మార్చి 19 : వేసవిలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పిస్తూ ప్రతీ ఒక్కరికి ఆరోగ్య సేవలు సకాలంలో అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మహేశ్వరరావు అన్నారు. శృంగవృక్షంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను ఆయన మంగళవారం పరిశీలించారు. క్యాంప్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరిని పరిశీలించి వారికి మందులు అందించాలన్నారు. గ్రామంలో గర్భిణులు, బాలింతలు, బీపీ, షుగర్, తదితర వ్యాధులతో బాధపడేవారు ఎంతమంది ఉన్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ లీలాలక్ష్మీ, సీహెచ్‌వో దేవదాసు, హెచ్ఎస్ కృష్ణమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీలు దివ్య కనకదుర్గ, మణి, ఏఎన్ ఎంలు రత్నకుమారి, శశి వెంకటేశ్వరి, సంధ్య, హెల్త్ అసిస్టెంట్‌లు దుర్గారావు, రంగారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాపులకూ ప్రత్యేక మేనిఫెస్టో ప్రకటించాలి : జోగయ్య

పాలకొల్లు, మార్చి, 19 : జయహో బీసీ సభ ద్వారా బీసీలకు కల్పించిన సౌకర్యాలను కాపులకు కూడా సమానంగా మేనిఫెస్టోలో ప్రకటించాలని మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఒక లేఖలో కోరారు. 52 శాతం ఉన్న బీసీలకు ప్రత్యేక మేనిఫెస్టో ద్వారా 11 సంక్షేమ ఫలాలను ప్రకటించినట్లుగానే 25 శాతం ఉన్న కాపులకు కూడా సౌకర్యాలు కల్పిస్తూ మేనిఫెస్టో ప్రకటించాలని కోరారు.



కరుగోరుమిల్లి ర్యాంప్‌లో ఇసుక తవ్వకాలు

ఆచంట, మార్చి 19: నియోజకవర్గంలో సిద్ధాంతం, నడిపూడి, కోడేరు, కరుగోరుమిల్లి నాలుగు ర్యాంప్‌లు కూడా కొన్ని నెలలుగా మూతపడ్డాయి. దీంతో అక్రమార్కులు ఇసుక దందాకు పాల్పడ్డారు. అయితే ఇటీవల ఆచంట మండలంలోని కరుగోరు మిల్లి ర్యాంప్‌కు సంబంధించి అనుమతులు రావడంతో ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. ఈ ర్యాంప్ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇసుక ఎగుమతులతో బిజీగా మారింది.ఆరు యూనిట్లకు రూ.10,500, ఐదు యూనిట్లకు రూ.9,500 వసూలు చేస్తున్నారు. అయితే ఈ ర్యాంప్ వద్ద బాట పేరుతో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే కొంతమంది మాత్రం ఈ ర్యాంప్‌కు ఎటువంటి పర్మిషన్‌లు లేకుండానే ప్రారంభించారని చెబుతున్నారు. అయితే ర్యాంప్ నిర్వాహకులు మాత్రం పూర్తిస్థాయిలో అన్ని అనుమతులు తీసుకునే ర్యాంప్ ప్రారంభించినట్లు చెబుతున్నారు.

పెండ్లికుమార్తెగా జలదుర్గ అమ్మవారు



కైకలూరు, మార్చి 19: కొల్లేటి కోట పెద్దింటమ్మ జాతర మహోత్సవాల్లో మంగళ వారం భక్తులు పెద్ద ఎత్తున అమ్మ వారిని దర్శించుకున్నారు. జలదుర్గ (పెద్దింటమ్మ) అమ్మవారిని పెండ్లికుమార్తెగా అలంకరించారు. ఈ సందర్భంగా కలశపూజ, కుంకుమపూజలు, పంచ హారతులిచ్చారు. అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ భుజబల పట్నానికి చెందిన ముదునూరి వెంకట శ్రీనివాసరాజు, నాగజ్యోతి, ఆకివీడుకు చెందిన పెన్మెత్స నాగ వెంకట పాండు రంగారావు, వెంకటలక్ష్మి దంపతులు చేశారు.

వదల బొమ్మాళీ !

ఇంకా తొలగని బొమ్మలు..రంగులు

బహిరంగ ప్రదేశాల్లో కనిపిస్తున్న రాజకీయ ఫ్లెక్సీలు, బ్యానర్లు

కోడ్ అమలులో నిర్లక్ష్యంపై విమర్శలు


ఏలూరులో సెంట్రల్ లైట్లకు వైసీపీ రంగులతో విద్యుద్దీపాలంకరణ

ఎన్నికలకోడ్ అమల్లోకి వచ్చి మూడురోజులు గడిచినా అధికార యంత్రాంగం మేల్కోలేదు. ఎన్నికల నియమావళిని అమలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తున్నారు. పలుచోట్ల వైసీపీ ప్రచార పోస్టర్లు, సచివాలయాలు, ఆర్బీకేలపై బ్యానర్లు తొలగించడంలో , విగ్రహాలకు ముసుగులు వేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు శనివారం షెడ్యూల్ విడుదల చేయడంతో కోడ్ అమల్లోకి వచ్చింది.24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాల్లో ఏర్పాటు చేసిన రాజకీయపార్టీల ఫ్లెక్సీలు, బోర్డులు తొలగించాల్సి ఉంది. నేతల విగ్రహాలకు ముసుగులు వేయాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల నిబంధనలు అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఏలూరు రూరల్, మార్చి 19: ఏలూరు రూరల్ చొదిమెళ్ల రైతుభరోసా కేంద్రానికి ఇప్పటికి వైసీపీ రంగులు తొలగించలేదు. శనివారపుపేట, శ్రీరామ్ నగర్, 12వ రోడ్డులోని సచివాలయంలో జగనన్న ఆరోగ్యశ్రీకి సంబంధించి ఫ్లెక్సీలు తొలగించలేదు. శ్రీరామ్‌నగర్ మూడోరోడ్డులో ఉన్న జగనన్న హెల్త్ క్లినిక్‌కు సంబంధించి బోర్డులు తొలగించలేదు. ఏలూరు మున్సిపాల్టీ పరిధిలో డివైడర్ మధ్యలో వైసీపీ రంగులతో కూడిన విద్యుత్ అలంకరణ నేటికి తొలగించకపోవడం, జిల్లాపరిషత్‌లోని ఇందిరమ్మ విగ్రహానికి ముసుగు వేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ అంటే ఆచితూచి వ్యవహరిస్తున్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా 24గంటల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో కోడ్ అమలుకు చర్యలు తీసుకున్నప్పటికి బహిరంగ ప్రదేశాల్లో మాత్రం దృష్టి సారించలేదు. విగ్రహాలపై ముసుగు వేయకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏలూరు క్రైం : ఏలూరు నగరంలో కొంత మంది ప్రజా ప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు సంబంధించి హోర్డింగులను ఏర్పాటు చేశారు. వాటిపై అధికారులు ఇంకా దృష్టి పెట్టలేదు. దుగ్గిరాల దగ్గర నుంచి ఏలూరు నగరంలోకి వచ్చే మార్గంలో వివిధ బోర్డులు, వైసీపీ ప్రజా ప్రతినిధుల చిత్రాలు ఉన్నప్పటికి తొలగించలేదు. కొంత మంది తమ వాహనాలపై ప్రజా ప్రతినిధుల ఫోటోలతో తిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి వాహనాలపై ఇప్పటి వరకూ కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదంటే అధికార పార్టీ కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి.

పెంటపాడు : మండలంలోని దర్శిపర్రు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని కమ్యునిటీ భవనంలో నిర్వహించేవారు. ఇటీవల నూతన భవనం నిర్మాణం చేసిన తరువాత కేంద్రాన్ని ఆ భవనంలోకి మార్చారు. అయితే కమ్యునిటీ హాల్ భవనానికి వైసీపీ రంగులు వేశారు. వాటిని మాత్రం నేటికి మార్చలేదు. ఈ భవనం పక్కనే జడ్పీ ఉన్నత పాఠశాల ఉంది. ఎన్నికలలో ఈ పాఠశాలను పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. మండలంలోని రాచర్ల రైతు భరోసా కేంద్రంలో కూడా ఇదే పరిస్థితి. ఈ భవనానికి కూడా వైసీపీ రంగులు వేశారు. మండలంలో చెత్త ను తీసుకువెళ్ళే రిక్షాలకు కూడా వేసిన వైసీపీ రంగులను ఇంకా తొలగించలేదు. మండలంలోని రావిపాడు గ్రామంలో రావిపాడు నుంచి అలంపురం జాతీయ రహదారి వరకూ వెళ్లే వంతెన వంతెనపై కూడా వైసీపీ రంగులు వేశారు. కోడ్ వచ్చినా నేటికి వీటినీ తొలగించలేదు.

పోలవరం : పోలవరం మండలంలో గ్రామాల ముఖద్వారాలు, శివార్లలో ఉన్న మండల పరిషత్ బోర్డులపై ఉన్న జగన్ ఫోటోలపై ఎలాంటి అచ్చాదన లేకుండా ఉన్నాయి. స్థానిక ఎంపీపీ వాహనంపై జగన్ బొమ్మ, వైసీపీ జెండా తొలగించలేదు.ఎన్నికల నియమావళి ఇతర పార్టీలకేనా అధికార పార్టీ నాయకులకు వర్తించవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.


దర్శిపర్రు పాత రైతు భరోసా కేంద్ర భవనానికి వేసిన వైసీపీ రంగులు


పోలవరంలో ముసుగు వేయని మండల పరిషత్ బోర్డు


ఏలూరు జడ్పీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ విగ్రహానికి ముసుగువేయని దృశ్యం


రావిపాడులో వంతెనకు వైసీపీ రంగులు


చొదిమెళ్లలో రైతు భరోసా కేంద్రం

ముసుగు తొలగించారు



పెంటపాడు : ఆంధ్రజ్యోతిలో మంగళ వారం ప్రచురితమైన 'వాటిని వదిలేసి వీటికి ముసుగేశారు' కథనంపై అధికారులు స్పందించారు. పెంటపాడు డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న స్వాతంత్ర్య సమర యోధుడు లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి వేసిన ముసుగు తొలగించారు. కళాశాలలో ప్రజా ప్రతినిధుల పేరుతో ఉన్న శిలా ఫలకాలకు ముసుగు వేశారు.


సదస్సులో మాట్లాడుతున్న రమేష్‌కుమార్

విచక్షణతో ఓటు వేస్తేనే సమాజంలో మార్పు

రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్

తణుకు, మార్చి 19 : ప్రతి ఒక్కరు విచక్షణతో ఓటు వేస్తేనే సమాజంలో మార్పు వస్తుందని రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో 'స్వేచ్ఛాయుత ఎన్నికలు-పౌర సమాజం' పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికైన పాలకులు పౌర సమాజం కోసం పనిచేయాలని చెప్పారు. తిరుపతి ఉప ఎన్నికల్లో 35 వేల దొంగ ఓట్లు సృష్టించి ఎన్ని కల్లో ఓట్లు వేశారని దొంగ ఓట్ల కట్టడి విషయంలో సిటిజన్ డెమోక్రసీ సంస్థ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ద్వారా విజయం సాధించామన్నారు. ఎన్నికల్లో వలంటీర్లను దూరంగా ఉంచాలని, ఉపాధ్యాయులను ఎన్నికల విధుల్లో ఉంచాలని చేసిన కృషి ఫలితం ఇచ్చిందన్నారు. దారి దీపం సంపాదకులు డీవీవీఎస్ వర్మ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను బలపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ రానున్న 20 ఏళ్లలో యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మేధావులు మేల్కొని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టూరి సత్య ఉషారాణి మాట్లాడుతూ నేటి యువత మంచి నిర్ణయం తీసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని సరైన నిర్ణయం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ మాట్లాడుతూ ఓటుహక్కు వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే హక్కు ఉంటుందని, అనేక కారణాలతో యువత ఓటు హక్కుకు దూరంగా ఉంటున్నారన్నారు. చిట్టూరి రీనాసాయి, విశ్రాంత అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.


రిటర్నింగ్ అధికారి నారాయణరెడ్డిని కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తహసీల్దార్ కార్యాలయంలోనే నామినేషన్ ప్రక్రియ జరగాలి : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు టౌన్, మార్చి, 19 : పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయంలోనే జరిగితే బాగుంటుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బీఎస్ నారాయణరెడ్డిని కలిశారు.ఎన్నికల కోడ్‌కు సంబంధించి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల అభిమానంతో కొందరు సొంత ఇళ్లకు కట్టిన ఫ్లెక్సీలను, బ్యానర్లను అనుమతి తీసుకునే ఏర్పాటు చేశామని, కొందరు అధికారులు అత్యుత్సాహంతో వైట్‌వాస్ వేసి పాడుచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఇళ్లదారుల అనుమతి ఉంటే ఏర్పాటు చేసుకోవచ్చనీ, అయితే ఖర్చు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎప్పటినుంచో ఎన్నికల నామినేషన్ల నిర్వహణ తహసీల్దార్ కార్యాలయంలో జరిగేదనీ, ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలోకి మార్పు చేయడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయం ప్రధాన రహదారి వెంబడి ఉండటం వల్ల ఎన్నికల ప్రక్రియ జరిగే 20 రోజులు పాటు ఆ రహదారిని బారికేడ్లతో బంద్ చేసి దుకాణాలు సైతం మూసి వేస్తారని దీని వలన వర్తకులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనిపై రిటర్నింగ్ అధికారికి పాలకొల్లు చాంబర్ వినతిపత్రం ఇచ్చిందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగేలా చూడాలని ఎమ్మెల్యే నిమ్మల కోరారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు, బొంతు తిరుమలరావు, బందెల భాస్కరరావు, జనసేన నాయకుడు రామలింగేశ్వరరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జక్కంపూడి లక్ష్మీనరసింహ నాగేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.


భీమవరం మండలం లోసరి జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ ప్రవీణ్ ఆదిత్య

చెక్ పోస్టులు 24 గంటలు పనిచేయాలి : జేసీ ఆదిత్య

రూ. 50 వేలు దాటితే ఆధారాలు తప్పనిసరి

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



భీమవరం రూరల్ /ఆకివీడు/ ఉండి మార్చి 19 : చెక్ పోస్టులు 24 గంటలు సమర్థవంతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య ఆదేశించారు. మంగళవారం భీమవరం మండలం లోసరి గ్రామం జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. నగదు, మద్యం, మాదక ద్రవ్యాలను వాహనాలలో తరలించకుండా కట్టడి చెయ్యాలన్నారు. మాదివాడ సెంటర్‌లో జాతీయ రహదారిపై ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. రూ.50 వేలు నగదు దాటితే ఆధారాలు తప్పనిసరన్నారు. ముఖ్యమైన వస్తువులు తీసుకెళుతున్నా వాటికి ఆధారాలుండాలన్నారు.ఆధారాలు లేనిచే సీజ్ చేస్తామన్నారు. ఎస్ఐ బత్తిన నాగబాబు కూడా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఉండిలో అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఉండి నుంచి ఆకివీడు వైపు వెళ్తున్న కార్లును తనిఖీ చేశారు కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర, ఈవోపీఆర్‌డీ, ఏఎస్ఐ తదితరులున్నారు.

రూ.2.88 లక్షలు నగదు స్వాధీనం



వీరవాసరం, మార్చి 19 : ఎన్నికల ఫ్లెయింగ్ స్క్వాడ్ జాతీయ రహదారిపై చేసిన తనిఖీల్లో రూ.1.62 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం 165వ జాతీయ రహదారిపై చేసిన తనిఖీల్లో చించినాడ గ్రామానికి చెందిన ఖండవల్లి ఇందు, సుమన్ దంపతులు ప్రైవేటు కారు తనిఖీ చేయగా రూ.1.62 లక్షలు లభించిందని ఆ సొమ్ము స్వాధీనం చేసుకున్నట్టు సభ్యులు రీసర్వే నాగేశ్వరరావు, ఏఎస్ఐ వీరభద్రరావు తెలిపారు. సరైన ధృవపత్రాలు లేకపోవడంతో వీరవాసరం మండల కార్యాలయంలోని ఏఆర్‌వోలు సుశీలా దేవి, విజయసారథిల వద్ద హాజరుపరచికి నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. భీమవరంలో కుట్టు మిషన్లు కొనుగోలు చేసేందుకు నగదు తీసుకెళ్తున్నామని బాధితులు అధికారుల వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు తీసుకెళ్ళడం నేరమని, నగదుకు సంబంధించిన ధృవపత్రాలను జిల్లా కేంద్రంలోని సీజ్‌డ్ మోనిటరింగ్ కమిటీ వద్ద సమర్పించి నగదు తిరిగి పొందవచ్చునని తెలిపారు.

సిద్ధాంతంలో రూ. 1.26 లక్షలు

ఆచంట :సిద్ధాంతంలో సోమవారం రూ. 51,600, మంగళవారం రూ.74,500 రూపాయలు అధికారులు పట్టుకున్నారని ఈ సొమ్మును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి స్వామినాయుడు తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా 50 వేల రూపాయలు కంటే ఎక్కువ నగదు ఎటువంటి పత్రాలు లేకుండా ఉంటే అటువంటి నగదును సీజ్ చేస్తామని తెలిపారు.

క్రైం కార్నర్

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని ఇద్దరి మృతి

భీమవరం క్రైం, మార్చి 19 : భీమవరం గవర్నమెంట్ రైల్వే పోలీస్‌స్టేషన్ (జీఆర్‌పీ) పరిధిలో గుర్తుతెలియని ఇద్దరు మృతి చెందారు. సుమారు 40 సంవత్సరాల మగ వ్యక్తి గుర్తు, లక్ష్మీనారాయణపురం హాల్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 45 సంవత్సరాలు ఉన్న మరో మహిళ రైలు ప్రమాదంలో మరణించినట్లు ఎస్ఐ పీటీవీ రమణ తెలిపారు. పసుపు రంగు మీద నీలం తెలుపు రంగు అడ్డచారల పొడుగు చేతుల చొక్కా, సిమెంట్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, ఎడమ తొడపై నల్లని పుట్టుమచ్చ ఉందన్నారు. మహిళ నీలం రంగు మీద తెలుపు పూల డిజైన్ కాటన్ చీర, గులాబీ రంగు జాకెట్ ధరించి ఉందని, ఆమె మెడలో ఒంటిపేట పసుపు తాడు ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. వివరాలు తెలిసిన వారు 70939 39777 నంబర్‌కు తెలియజేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని దుర్మరణం

ఏలూరు క్రైం, మార్చి 19 : మోటారు సైకిల్‌పై తల్లిని ఎక్కించుకుని అమ్మమ్మ ఇంటి నుంచి వెళ్తుండగా మార్గమధ్యలో ఒక క్రాస్ రోడ్డు వద్ద అతి వేగంగా వచ్చిన ఆటో వెనుక నుంచి ఢీ కొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలతో తల్లి బయటపడింది. ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామానికి చెందిన మాత్రపు నాగమణికి భర్త కొన్నేళ్ళ క్రితం మరణించగా తన ఇద్దరు కుమారులతో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నది. చిన్న కుమారుడు సుబ్బారావు (21) తన పల్సర్ మోటారు సైకిల్‌పై తల్లి నాగమణిని ఎక్కించుకుని ఏలూరు సమీపంలోని వట్లూరుకు మంగళవారం సాయంత్రం వెళ్లాడు. రాత్రి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో గవర్నమెంట్ ఐటీఐ క్రాస్‌రోడ్డు వద్ద వట్లూరు నుంచి ఒక ఆటో అతి వేగంగా వచ్చి మోటారు సైకిల్‌ను ఢీకొట్టింది.తీవ్ర గాయాలైన సుబ్బారావును ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏలూరు త్రిటౌన్ సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని ఆత్మహత్య

ఏలూరు క్రైం, మార్చి 19 : భార్య పుట్టింటికి వెళ్ళిపోయిందని ఒక వ్యక్తి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు బీడీ కాలనీ గట్టు ప్రాంతానికి చెందిన చిప్పాడ యర్రవరప్రసాద్ (28)కు భార్య నిష, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నాడు. కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్న నేపథ్యంలో మూడు రోజుల క్రితం అనూష తన పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపానికి గురైన వరప్రసాద్ తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు రూరల్ ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లింగపాలెం అడవిలో గుర్తు తెలియని మృతదేహం

లింగపాలెం, మార్చి 19:లింగపాలెం మండలం లింగపాలెం, పాతిమాపురం మధ్యలో ఉన్న అడవిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఫారెస్ట్ గార్డుగా పనిచేస్తున్న పుల్లారావు అనేవ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కుళ్ళిపోయి గుర్తుతెలియని స్థితిలో ఉన్న మృతునికి సుమారు 42 నుంచి 50 లోపు వయసు ఉంటుందని ఎస్ఐ పి.చెన్నారావు తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

ఏలూరు క్రైం, మార్చి 19 : వివాహ సమయంలో ఇచ్చిన కట్నం చాల లేదంటూ అదనపు కట్నం తీసుకురావాలని వేధించిన భర్తతో పాటు అత్త, మామలు, ఇద్దరు ఆడపడుచులపై ఏలూరు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏలూరులోని పాండురంగపురానికి చెందిన చిరువోలు దుర్గాభవానీకి 2016లో నూజివీడు మండలం విసన్నపేట అగ్నిమాపక శాఖలో హోంగార్డుగా పనిచేస్తున్న యజ్ఞనారాయణతో వివాహం అయింది. వీరికి ఒక కుమార్తె ఉంది. ఇటీవల కట్నం కోసం వేధింపులకు గురి చేసి అత్తింటి నుంచి పంపించి వేశారు. అప్పటి నుంచి ఆమె పుట్టింటి వద్దే కుమార్తెతో ఉంటున్నది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు టూటౌన్ పోలీసులు భర్త యజ్ఞనారాయణ, అత్త వీరమ్మ, మామ వెంకటేశ్వరరావు, ఆడపడుచుకుల వరలక్ష్మి, నాగసరోజనీలపై కేసు నమోదు చేశారు.

బస్టాండ్‌లో దొంగల్ని పట్టుకున్న ప్రయాణికులు

నరసాపురం, మార్చి 19: నరసాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు మహిళల్ని ప్రయాణికులు పట్టుకున్నారు. ఒక ప్రయాణికురాలు దగ్గర నుంచి సెల్‌పోన్, బ్యాగ్‌లోని బంగారాన్ని దొంగలిస్తుండగా వెనుక ఉన్న ప్రయాణికులు పట్టుకున్నారు. దీంతో ఆమెకు సహకరించిన మరో నలుగురు అక్కడికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వీరిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

రెండు ఆటోలు ఢీ..కూలీలకు గాయాలు

జంగారెడ్డిగూడెం, మార్చి 19 : జంగారెడ్డిగూడెం ఎస్ఆర్ బంక్ వద్ద మంగళవారం రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో వ్యవసాయ కూలీలకు గాయాలయ్యాయి. కొయ్యలగూడెం మండలం పొంగుటూరుకు చెందిన వ్యవసాయ కూలీలు 12 మంది జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం పొగాకు పనుల కోసం వెళ్లారు. పనులు ముగించుకుని వస్తుండగా బైపాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి ఓ మహిళ ద్విచక్రవాహనంతో అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో ఆటోను పక్కకు తిప్పాడు. పైప్‌ల లోడుతో ఎదురుగా వస్తున్న ట్రక్ ఆటోను ఢీకొట్టారు. దీంతో ఆటో డ్రైవర్ ముత్యంతో సహా ఐదుగురు కూలీలకు తీవ్ర గాయాలు కాగా, మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని స్థానికులు 108, వేరొక ఆటోలో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా, ఆటో డ్రైవర్ ముత్యంను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన కూలీలలో మర్లపూడి కళావతి, జగ్గు రమేష్‌లను మెరుగైన వైద్యం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


చికిత్స పొందుతున్న గాయపడ్డ కూలీలు





నా భర్త ఆచూకీ చెప్పండి

అమ్మపాలెంలో రహదారి పక్కన దీక్ష

జంగారెడ్డిగూడెం, మార్చి 19: భర్తను దాచిపెట్టి తన కాపురాన్ని నాశనం చేస్తున్నారని తన భర్త ఆచూకీ తెలపాలని భార్య ఆందోళనకు దిగింది. జంగారెడ్డిగూడెం మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన దుర్గాభవానీ అమ్మపాలెం వెళ్లే రహదారి పక్కన మంగళవారం దీక్ష చేపట్టింది. విషయం తెలుసుకున్న లక్కవరం ఎస్ఐ సుధీర్ దీక్ష కొనసాగుతున్న ప్రాంతానికి వెళ్లి ఆమెతో మాట్లాడి సమస్య అడిగారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లికి చెందిన తనకి జంగారెడ్డిగూడెం మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన డొక్కా రామాంజనేయులుకి 2023లో వివాహం జరిగిందన్నారు. వివాహం జరిగిన కొన్ని నెలలకే అత్త, మామ ఆడపడుచు, ఆడపడచు భర్త కానిస్టేబుల్ తనపై వేధింపులకు పాల్పడటం మొదలు పెట్టారన్నారు. దీనిపై ద్వారకాతిరుమల, ఏలూరు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేయగా అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చారన్నారు. మూడు నెలలు బాగానే ఉన్నామని శివరాత్రి నాటి నుంచి తన భర్తను దాచిపెట్టి తన వద్దకు రాకుండా చేశారని తన భర్తను తన వద్దకు తీసుకొచ్చి అప్పగించేంత వరకు దీక్ష విరమించేది లేదని పోలీసులకు చెప్పింది.

దండు మారెమ్మ ఉత్సవాలు ప్రారంభం



గణపవరం, మార్చి 19: గణపవరం పరిసర గ్రామాల ప్రజల ఇలవేల్పు దండు మారెమ్మ వార్షిక మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి ఈ నెల 19 నుంచి 27 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారికి గవళ్లగుడుపు సేవ నిర్వహించారు. గరగనృత్యాలు, శక్తివేషాలు, బుట్టబొమ్మలు, తీన్‌మార్ వాయిద్యాలు, చిత్ర విచిత్ర వేషాలతో అమ్మవారిని బాణసంచా కాల్పుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. 27న అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వైభవంగా మూలస్థానేశ్వరి జాతర



యలమంచిలి, మార్చి 19: యలమంచిలిలో మూలస్థానేశ్వరి అమ్మవారి జాతర మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి, ఆలయ ప్రాంగణానికి ప్రత్యేక అలంకరణలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గరగనృత్యాలు, బాణసంచా కాల్పులు, ఫ్లయింగ్ డీజే, తీన్‌మార్, పేనేరు డప్పులు, అఘోరా వేషధారణలు, సంప్రదాయ వాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో అమ్మవారి జాతర నిర్వహించారు. తాళ్లూరి బుజ్జిబాబు, తాళ్లూరి సత్యశ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అర్ధవరంలో సీతారామ విగ్రహ ప్రతిష్ఠ పూజలు



సీతారాముల విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

గణపవరం, మార్చి 19: అర్ధవరం గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయం, శిఖర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని మంగళవారం పురవీధుల్లో ఊరేగించారు. బుధవారం 10.06 నిమిషాలకు ఆలయ, శిఖర విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. అనంతరం అన్నసమారాధన జరుగుతుందని తెలిపారు.

పెనుమదంలో అమ్మవార్ల జాతర



అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

పోడూరు, మార్చి 19: పెనుమదంలో శ్రీమహాలక్ష్మమ్మ, చల్లాలమ్మ, గంట్లమ్మ, ధనకొండ్లమ్మ, పోలేరమ్మ, గోగులమ్మ అమ్మవార్లను మంగళవారం మేళతాళాలు, డప్పులు, భాజాభజంత్రీలు, బాణసంచా కాల్పులు, భక్తజనసందోహం మధ్య నడివీధికి తీసుకొచ్చి జాతర ప్రారంభించారు. కొళగార కమిటీ చైర్మన్ కర్రే రామచంద్రరావు కొబ్బరికాయ కొట్టి దూపదీపాలతో ఆశాదులు ఘటాలతో అమ్మవార్లను నడివీధికి తీసుకొచ్చారు. అమ్మవార్లు నడియాడే రహదారి వెంట పసుపునీళ్లు పోసి చల్లటి వస్త్రాలు, పూలవర్షం మధ్య అమ్మవార్లకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు అమ్మవార్లకు పసుపునీళ్లు పోసి హారతులతో ధూపదీపాలతో నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొళగార కమిటీ మాజీచైర్మెన్ దేవరపు వీరరాఘవులు, ఈవో పిల్లి సూర్యనారాయణ, దేవరపు దొరబాబు, తంగెళ్ల సత్యనారాయణ, వనచర్ల రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అభయాంజనేయ స్వామికి పూజలు



స్వామిని దర్శించుకుంటున్న శివ

ఉండి, మార్చి 19: అభయాంజనేయసామిని మాజీ ఎమ్మెల్యే శివ రామ రాజు దర్శించుకున్నారు. మంగళవారం ఆరేడులోని అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు.

'ఇన్‌చార్జిని మారుస్తున్నారనే పార్టీలో చిచ్చు'



విలేకర్లతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నరసాపురం టౌన్, మార్చి 19: వైసీపీకి, ముదునూరి ప్రసాద రాజుకు టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామ రాజు తొత్తుగా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మో హన్, రజిక సంఘం అధ్యక్షుడు నడిపూడి కృష్ణ, రేవు ప్రభుదాసు, పోలిశెట్టి సత్తిబాబు, తంగెళ్ళ నాగేశ్వరరావు, బస్వాని ఏడుకొండలు, ఎం.రాంప్రసాద్ ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ పొత్తూరి భాగోతమంతా పార్టీ అధిష్ఠానం వద్దకు చేరిందన్నారు. పార్టీలో కాపువర్గానికి చెందిన కొవ్వలి నాయుడిని ఏటీఎంలా వాడుకుని అతని మీద అధిష్ఠానానికి ఫిర్యాదు చేసి టిక్కెట్ రాకుండా చేశారన్నారు. త్వరలో ఇన్‌చార్జిని మారుస్తారన్న సమాచారం తెలుసుకున్న పొత్తూరి పార్టీలో చిచ్చు పెడుతున్నారన్నారు. నరసాపురంలో మద్యం బార్ పొత్తూరి రామరాజు సిండికేట్‌కు దక్కిందంటే దాని వెనుక ముదునూరి అండదండలే ఉన్నాయ న్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు చెంపాటి సత్యనారాయణరాజు, ఆండ్రాజు రామన్న, కొట్టు పండు, తాతాజీ, హేమలత, సురేష్, దానియేలు, చందు, బళ్ల మూర్తి, చాగంటి ఆనంద్, పాల్గొన్నారు.

'కాంగ్రెస్ కార్యాలయం కబ్జా'

నరసాపురం టౌన్, మార్చి 19: మేదర్ల వంతెన వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని కబ్జా చేశారని నరసాపురం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కానూరి బుజ్జీ ఆరోపించారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ భవనానికి సంబంధించిన డాక్యుమెంటన్నీ కాంగ్రెస్ పేరునే ఉన్నాయన్నారు. న్యాయస్థానం కూడా కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని తీర్పు నిచ్చిందన్నారు. వైసీపీ నాయకులు మాత్రం దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. దీనిపై మళ్లీ పోరాటం చేస్తామన్నారు. నరసాపురం కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇంకా ఎవరికి ఇవ్వలేదన్నారు.

భద్రతా వైఫల్యంపై విచారణ జరిపించాలి



విలేకర్లతో మాట్లాడుతున్న డాక్టర్ రాజ్యలక్ష్మి

నరసాపురం, మార్చి 19: ప్రధానిమంత్రి మోదీ హాజరైన చిలకలూరిపేట ప్రజాగళం సభలో భద్రత వైఫల్యంపై ఎన్నికల సంఘం విచారణ జరిపించాలని జిల్లా టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ సభలో కొంత మంది పోల్స్ ఎక్కినా, అడుగడుగున ట్రాఫిక్ జామ్ అయినా... పోలీసులు క్లియర్ చేయక పోవడం భద్రత వైఫల్యమేనన్నారు. దీనిపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర పథకాలకు వైసీపీ స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు.

కార్యాచరణతో ముందుకు వెళదాం

వీరవాసరం, మార్చి 19: కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్ళి ఉమ్మడి కూటమి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు విజయానికి కృషి చేయాలని మత్స్యపురి గ్రామ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి పేర్కొన్నది. మంగళవారం మత్స్యపురిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రానున్న ఎన్నికల్లో వ్యవహరించాల్సిన అంశంలో కార్యాచరణపై చర్చించారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు

సర్పంచ్‌ల ఫొటోలకు ముసుగులు సరికాదు

పెంటపాడు, మార్చి 19: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సర్పంచ్‌ల ఫొటోలకు కూడా ముసుగులు వేయడం సరికాదని మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు ఆధ్వర్యంలో సర్పంచ్‌లు ఎంపీడీవో బాలాజీ వెంకటరమణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌లు పార్టీలకతీతులని వారి ఫొటోలకు ముసుగులేయడం వారిని అవమానించడమేనన్నారు.

సభలు, ర్యాలీలకు అనుమతి తీసుకోవాలి



ఆచంటలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరిస్తున్న ఆర్వో స్వామి నాయుడు

ఆచంట, మార్చి 19: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారము అన్ని రాజకీయ పార్టీల వారు బహిరంగ ప్రదేశాల్లో సభలు, ర్యాలీలు నిర్వహించుటకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి: ఆర్డీవో

నరసాపురం, మార్చి 19: ఎన్నికల నియమావళిని అధికారులు తూచ తప్పకుండా అమలు చేయాలని ఆర్డీవో అంబరీష్ ఆదేశించారు. మంగళవారం డీఎస్పీ జి.శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇందులో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రచారానికి వినియోగించే మైక్‌లకు విధిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించేటప్పుడు విధిగా ఫోన్ నెంబర్లు వేయాలన్నారు. గ్రామ, వార్డుల్లో ఎన్నికల స్క్వాడ్‌లు పర్యటిస్తూ ఉండాలన్నారు. చెక్‌పోస్టులను పటిష్టంగా నిర్వహించాలన్నారు. వాహనాలను విధిగా తనిఖీ చేయాలన్నారు.

పార్టీలకు తొత్తులుగా ఉంటే కఠిన చర్యలు



ఆకివీడు, మార్చి 19: బీఎల్వోలు ఏ ఒక్క పార్టీకి తొత్తుగా పనిచేస్తున్నట్లు ఆధారాలుంటే ఎన్నికల నిబంధనలు కఠినంగా ఉంటాయని తహసీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, ఎంపీడీవో వై.రామకృష్ణ హెచ్చరించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్వోలతో వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొత్త ఓట్లు నమోదుకు ఏప్రిల్ 15 వరకూ వినియోగించుకోవచ్చునన్నారు. వలంటీర్లకు జూన్ 5వరకూ ప్రభుత్వ విధులలో సంబంధాలుండవన్నారు.

పార్టీల నాయకులతో అధికారుల సమావేశం

ఆకివీడు, మార్చి 19:ఎన్నికలకు సంబంధించిన పూర్తి సమాచారం లేకుండా అధికారులు ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం తగదని పార్టీల నేతలు ఆగ్రహించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఎం శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారుల దగ్గర సమాచారం లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తే సెంటర్‌లలో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సంఘాలకు సంబంధించి జెండాలు కూడా సిబ్బంది తొలగించారని ఐద్వా నేతలు మండిపడ్డారు.

ఎన్నికలు సజావుగా జరగటానికి సహకరించాలి

పాలకొల్లు అర్బన్, మార్చి 19 : రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగడానికి అధికారులకు ప్రజా ప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని పాలకొల్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.శివనారాయణ రెడ్డి కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన విలేకర్లతో మాట్లాడారు. 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాల్లోగల పోస్టర్స్, కరపత్రాలు, బ్యానర్లు తొలగించడం జరిగిందని, 72 గంటల్లో ప్రైవేటు స్థలాల్లో ఉన్న వాటిని తొలగించడానికి సమయం ఇచ్చామని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని వారికి12 బి ఫారమ్ ద్వారా హోమ్ ఓటింగ్ నిమిత్తం (85 ఏళ్ళు దాటిన వృద్ధులు, 40 శాతం పైగా ఉన్న పిడబ్ల్యూ వోటర్స్) పోస్టల్ బ్యాలెట్‌కు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అన్ని అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

కెపిపాలెం నార్త్‌లో పోస్టర్లు తొలగింపు

మొగల్తూరు, మార్చి 19: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాలు, గోడలపై అతించిన పోస్టర్‌లు, బ్యానర్లు తొలగిస్తున్నారు. మంగళవారం కెపిపాలెం నార్త్ గ్రామంలో వీటిని తొలగించడంతో పాటు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు.







కాంభొట్లపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల సతీమణి సూర్యకుమారి.. గణపవరం మండలంలో ధర్మరాజు ప్రచారం.. పెంటపాడులో ఐక్యత చాటుతున్న వలవల, బొలిశెట్టి

'వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి'

యలమంచిలి, మార్చి 19: వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సతీమణి సూర్యకుమారి అన్నారు. కాంభొట్లపాలెం గ్రామంలో నిమ్మల సూర్యకుమారి టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే డాక్టర్ రామానాయుడును మరోసారి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

కూటమిని గెలిపించండి

గణపవరం, మార్చి 19: వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో విరోధక శక్తిగా తయారైందని గణపవరం ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని జనసేన అభ్యర్థి పచ్చమట్ల ధర్మరాజు ప్రజలను అభ్యర్థించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంగళవారం గణపవరం మండలంలోని వెంకట్రాజపురం, ముప్పర్తిపాడు గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి ఓట్లు అభ్యర్థించారు. ఐదేళ్ళలో పేరుకు పోయిన మౌలిక సమస్యలను ఉమ్మడి ప్రభుత్వంతోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

తణుకు, మార్చి 19: ప్రజాగళం భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సభకు లక్షలాది మంది వస్తే భద్రత కల్పించడంలో పోలీసు యంత్రాంగం విఫలమైందన్నారు. జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో మంత్రులు పోటీ పడుతున్నారని సభలో ప్రధాని చెప్పారని అన్నారు.

అత్యధిక మెజార్టీతో బొలిశెట్టిని గెలిపించాలి

పెంటపాడు, మార్చి 19: టీడీపీ శ్రేణులంతా కలసికట్టుగా పనిచేసి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌కు జిల్లాలోనే అత్యధిక మెజారిటీ తీసుకురావాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వలవల బాబ్జి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం పెంటపాడులో పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలన్నారు. నియోజకవర్గంలో వైసీపీకి అభ్యర్థి దొరకలేదు కాబట్టే మరలా కొట్టు సత్యనారాయణకే సీటు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి అభ్యర్థి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో దొంగల పాలన సాగుతోందని, చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం గాడిలో పడుతుందన్నారు.



ప్రచారం చేస్తున్న బొమ్మిడి నాయకర్

కూటమికి అండగా నిలవాలి

నరసాపురం రూరల్, మార్చి 19: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటర్లు అండగా నిలవాలని జనసేన కన్వీనర్ బొమ్మిడి నాయకర్ కోరారు. మంగళవారం మల్లవరం, కే బేతపూడి గ్రామాల్లో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలందించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా నాయకర్ మాట్లాడుతూ అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని జగన్ నెట్టారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వలవల నాని, ఆకన చంద్రశేఖర్, రవీంద్ర, దుర్గాప్రసాద్, గోపి, రాజు, వెంకటేశ్వర్లు, మోహన్‌బాబు, శ్రీను, దుర్గారావు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

మొగల్తూరు, మార్చి 19: జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై కాళీపట్నం గ్రామంలో 50 మంది వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళవారం జనసేన పార్టీలో చేరారు. ఈసందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసీపీ పార్టీకి చరమగీతం పాడాలన్నారు. రాష్ట్ర అభ్యున్నతి కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఎన్నికల బరిలో నిలిచాయనారు. కార్యక్రమంలో జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, నిప్పులేటి తారక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయానికి ఆభరణాలు అందజేత



కాళ్ళ, మార్చి 19 : కాళ్ళ గ్రామంలో గంగా పార్వతి సమేత సోమేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భం గా గ్రామానికి చెందిన కీ.శే. నిమ్మల భోగయ్య మద్దిరావమ్మ దంపతుల కుమారుడు నిమ్మల రామ్మోహనరావు (రాము), ఝాన్సీ మహాలక్ష్మి దంపతులు అమ్మవార్లకు 2 బంగారు మంగళ సూత్రాలు సెట్లు, స్వామివారికి వెండి యగ్నోపవేతం, తలంబ్రాలు పోసుకునే 2 వెండి కొబ్బరి చిప్పలు అందిచారు. వీటి విలువ సుమారు రూ.1,20,000 ఉంటుదని దేవస్థా నం చైర్మన్ గనిశెట్టి షణ్ముకేశ్వరరావు, ఈవో శ్రీనివాసరాజు తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

పాలకొల్లు అర్బన్, మార్చి 19 : క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం హుండీలను లెక్కించగా రూ.13లక్షల 37వేల 985 నగదు, 23.350 గ్రాముల బంగారం, 2.80 కిలోల వెండి వివిధ దేశాలకు చెందిన 10 కరెన్సీ నోట్లు వచ్చినట్టు ఈవో యాళ్ళ సూర్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం.. మహిళలకు చీరలు పంపిణీ




కేకు కట్ చేస్తున్న బొలిశెట్టి రాజేశ్

తాడేపల్లిగూడెం అర్బన్, మార్చి 19: తాడేపల్లిగూడెం ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ పుట్టిన రోజు సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి రాజేష్ యువసేన సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ, అన్నసమారాధన, పడాల వృద్ధాశ్రమంలో అన్నదానం, చలివేంద్రం ప్రారంభం, చిన్నారులకు వస్త్రాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

టెన్త్ హిందీ పరీక్ష ప్రశాంతం

కాళ్ళ..41 మంది గైర్హాజరు



కాళ్ళలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థినులు

కాళ్ళ, మార్చి 19 : కాళ్ళ, కోపల్లె, కలవపూడి, ఏలూరుపాడు జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు హిందీ పరీక్ష 778 మంది రాయాల్సి ఉండగా 737 మంది రాశారని, 41 మంది గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి ఎ.రవీంద్ర తెలిపారు.

ఆకివీడు..54 మంది గైర్హాజరు

ఆకివీడు: మండలంలో జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల, నారాయణ, సెంట్ అలోసియేస్ హైస్కూల్స్, చినకాపవరం జిల్లా పరిషత్ హైస్కూల్స్‌కు సంబంధించి 818 మందికి 54 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు అధికారులు తెలిపారు.

వీరవాసరం.. 49 మంది గైర్హాజరు

వీరవాసరం: మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలకు సంబంధించి 49 మంది గైర్హాజరు అయ్యారు. వీరవాసరంలోని రెండు పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు.

ఆచంట..47 మంది గైర్హాజరు

ఆచంట: మండలంలో 540 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 13 మంది గైర్హాజరయ్యారు. 31 మంది ప్రైవేటు విద్యార్థులకు గాను 17 మంది గైర్హాజరైనట్టు ఎంఈవోలు ఉషారాణి, రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

నరసాపురం.. .67 మంది గైర్హాజరు

నరసాపురం రూరల్: పట్టణ, మండలంలోని తొమ్మిది కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షల్లో 1734 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో పుష్పరాజ్యం తెలిపారు. 67 మంది గైర్హాజరయ్యారన్నారు.

పాలకోడేరు.. 33 మంది గైర్హాజరు

పాలకోడేరు: మండలంలో 648 మంది విద్యార్థులకు గాను 615 మంది పరీక్షకు హాజరయ్యారని, 33 మంది గైర్హాజరయ్యారని ఎంఈవో పీవీఎస్ నాగరాజు తెలిపారు.


పాలకొల్లు.. 138 మంది గైర్హాజరు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణం రూరల్ మండలంలో మొత్తంగా 1128 మంది బాలురు, 1009 మంది బాలికలు పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా 138 మంది హాజరు కాలేదని ఎంఈవో కార్యాలయ అధికారి తెలిపారు.

ఉండి.. 12 మంది గైర్హాజరు

ఉండి: మండలంలో 572 మంది విద్యార్థులకు గాను 560మంది హాజరయ్యారు. 12 మంది హాజరుకాలేదు.

పేరు మారిన వీఈసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల



విలేకరులతో మాట్లాడుతున్న సెక్రటరీ కరస్పాండెంట్ వర్ధినీడి బాబ్జి

వీరవాసరం, మార్చి 19: వీరవాసరం ఎడ్యుకేషన్ కమిటీ (వీఈసీ) ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరును వర్ధినీడి సత్యనారాయణ అండ్ వీఈసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మారుస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉత్తర్వులు ఇచ్చారని యాజమాన్య సెక్రటరీ కరస్పాండెంట్ వర్ధినీడి సత్యనారాయణ (బాబ్జి) తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలియజేశారు. విద్యా సంస్కరణలలో భాగంగా ఎయిడెడ్ కళాశాలను యాజమాన్యాల అంగీకారంతో ప్రభుత్వంలో విలీనం చేశారు. వీఈసీ కళాశాల కమిటీ ఎప్పుడో రద్దు అయ్యిందని అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న తన తండ్రి వర్ధినీడి సత్యనారాయణకు అప్పగించగా ప్రైవేట్ నుంచి ఎయిడెడ్‌కు అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి కళాశాల కమిటీ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్యే వర్ధినీడి సత్యనారాయణ పేరును జత చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలగా పేరు మార్చటం ఆయనకు ఇది నిజమైన నివాళులు అని సెక్రటరీ కరస్పాండెంట్ బాబ్జి అన్నారు. కళాశాలకు చెందిన రూ 10 కోట్ల విలువైన ఆస్తితో పాటు, ఎఫ్‌డిఆర్, స్పెషల్ ఫీజుగా ఉన్న రూ.28 లక్షల డిపాజిట్‌లను ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు.

ఎలక్ట్రీషియన్ల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం రూరల్, మార్చి 19: ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో మంగళవారం నిర్వహించిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వృత్తిదారుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వృత్తిపనివార్ల సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. యూనియన్ అధ్యక్షుడు బండి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి జె. చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

తాడేపల్లిగూడెం రూరల్, మార్చి 19: తాడేపల్లిగూడెంలోని వార్ఫ్ రోడ్డులో మంగళవారం పట్టణ పోలీసులు పేకాట స్థావరంపై దాడిచేసి ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 14,130 నగదు, సెల్‌ఫోన్లు, మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. వీరిలో పెంటపాడు మండలానికి చెందిన వైసీపీ రైతు సంఘ నాయకులు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.

ఉగాది వేడుకల పోటీలు

భీమవరం టౌన్, మార్చి 19 : ఉగాది వేడుకల పోటీలను మంగళవారం శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాలలో బధిరులతో ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతిరావు, చిత్రలేఖన ఉపాధ్యాయ్ని కె.హిమబిందు, నిర్వాహకుడు చెరుకువాడ రంగ సాయి పాల్గొన్నారు. ఈ పోటీల్లో 34 మంది పాల్గొన్నారు.

అన్నసమారాధన

తాడేపల్లిగూడెం రూరల్, మార్చి 19: తాడేపల్లిగూడెంలోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయం (పెద్ద శివాలయం) వద్ద మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఈతకోట భీమశంకరరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది.

ఉచిత వైద్య సేవలు

తణుకు, మార్చి 19: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జనరిక్ మందులు షాపు సంయుక్తంగా ఉచిత వైద్య సేవలు మంగళవారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. డాక్టర్ బి.రమేష్‌చంద్రబాబు 30 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ, కాయల నాగేశ్వరరావు, కార్యదర్శి కోసూరి గాంధీ, ఇవటూరి లక్ష్మణరావు, చేబ్రోలు సాధు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

భీమవరం టౌన్, మార్చి 19 : ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌టీవో రవివర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వికలాంగులతో ఓటు ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటుపై అవగాహన కల్పించేందుకు ఎన్నికల సంఘం ఎంతో కృషిచేస్తోందని, కొంత మంది తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవటం దురదృష్టకరమని అన్నారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రెవెన్యూశాఖ, శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత నెల రోజులుగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌కే చాన్‌బాషా, గాతల జేమ్స్ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి సాయం

పెంటపాడు, మార్చి 19: పెంటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు చెప్పుల వాసు ఇటీవల అనారోగ్యానికి గురవడంతో మంగళవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా బాబ్జితో పాటు నియోజకవర్గ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో రూ. లక్షను వాసుకు అందజేశారు.